నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 27 సెప్టెంబరు 2024 | పేజీలు 8





# అన్యాయాన్ని ఉపేక్షించేది లేదు

- ఆర్థికంగా నష్టపోయిన బాధితుడికి సత్వర న్యాయం చేయాలి
- శాంతి భద్రతల పరిరక్షణ కోసం గట్టి చర్యలు
- కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** అన్యాయాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, ఆర్థికంగా నష్టపోయిన బాధితుడికి సత్వర న్యాయం చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణ కోసం గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ అన్నారు. గురువారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని సబ్ డివిజన్ డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామాల్లో, పట్టణాల్లో మిగతా 2లో


సమావేశంలో మాట్లాడుతున్న కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్

# ఇంటి పోరు..



- భాజాపాలో చీలికలు
- వీధికెక్కిన విభేదాలు
- తాజా,మాజీల మధ్య సెగలు..

ఇంటిలోన పోరు ఇంతింత కాదయా అన్నట్టు బిజెపి ఇంటి పోరు బజారుకెక్కింది. ఇద్దరు పెద్ద నేతల మధ్య వివాదం వీధి దాకా వచ్చింది. ఇందుకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం వేదికగా మారింది. ఎన్నికల ముందు సీట్ల కేటాయింపు సమయంలో పరిస్థితి ఏలా అయితే ఉండేదో మళ్లీ అలానే తయారైంది ఆదోని పరిస్థితి. తాజీ, మాజీల మధ్య పచ్చి గడ్డి వేస్తే భగ్గుమనే స్థితికి చేరింది. దీంతో కాషాయంలో కలవరం మొదలైంది.

**ఆదోని, మేజర్ న్యూస్ :** కూటమి పుణ్యాన కర్నూలు జిల్లాలో కమలం వికసించింది. పార్థసారథి ఆదోనికి ఎమ్మెల్యే భాగ్యం లభించింది. జిల్లాలో భాజాపాకు జోష్ పెరిగింది. అయితే మూడు నెలలు కూడ కాక మునుపే కూటమిలో ముసలం మొదలైంది. అది కాస్త ఇంటి పోరుగా తయారైంది. ఎమ్మెల్యే పార్థసారథి, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌జైన్‌ల మధ్య దూరాన్ని పెంచింది. ఎమ్మెల్యే తీరుతో సొంత పార్టీ కార్యకర్తలు ఆవేదన చెందుతున్నట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతుంది. ఎన్నికల్లో కష్టపడి గెలిపిస్తే గెలిచాక తమలను నిర్లక్ష్యం చేస్తున్నారని బిజెపి కార్యకర్తలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. దీనికితోడు తమను ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాపిన వైసీపీ నేతలను అక్కున చేర్చుకొని ఉన్న పథకాలన్ని వారికే ఇస్తూ, వారికి పెత్తనం కట్టబెడుతూ, ఎమ్మెల్యే చేస్తున్న నిర్వాహకమేమిటని ప్రశ్నిస్తున్నారు.

**తాజా, మాజీల మధ్య దూరం :** ఆ ఇద్దరూ బిజెపిలో బలమైన నేతలు ఒకరేమో తాజా ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మరోకరు ఆదోని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌జైన్ ఈ ఇద్దరి నేతల మధ్య వివాదం కాస్త రోజు రోజుకు గాలివానగా మారింది. మిగతా 2లో

## నకిలీ బయో మందుల రవాణాకు
# రాదారి నాగులదిన్నె వారధి

- అన్నదాతకు తప్పని దగా..
- తుంగభద్ర తీరంలో రాజ్యం ఏలుతున్న వ్యాపారులు
- వ్యవసాయ అధికారులు ఏ మత్తులో ఉన్నారన్న ఆరోపణలు
- తెలంగాణా నుండి హద్దులు దాటుతున్న అక్రమ రసాయనాలు
- నాగులదిన్నె కేంద్రంగా అంతా పంపకాలు

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** నకిలీ బయో మందులకు రాచమార్గం నాగులదిన్నె వారధి రాదారిగా మారింది .. జోగులాంబ గద్వాల జిల్లాలోని ఓ గ్రామం నుండి రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్నాయి..మన రాష్ట్ర సరిహద్దుల్లో నుండి ఇంత జరుగుతున్నా వ్యవసాయ శాఖ అధికారులు ఏ మత్తులో ఉన్నారనే ఆరోపణలు బుజానికిఎత్తుకోవాల్సి వచ్చింది.. జిలా పశ్చిమ ప్రాంతంలో సాగు నీటి వనరులను ఆసరాగా చేసుకుని పంటలపై బయో మందుల దాడిని ప్రేరేపిస్తున్నారు. ఖరీఫ్ రభి సాగులో ప్రతి ఏటా బయో మందుల వాడి తుంగభద్ర తీరం రైతాంగం దగా పడుతూనే ఉంది..నదీ తీర గ్రామాల్లో నెలకున్న క్రిమి సంహారక మందుల దుకాణాల్లో అన్నదాతలకు నకిలీ బయ మందులు అందించి వ్యాపారులు రాజ్యమేలుతున్నారు.నదీ తీరంలో వ్యాపార కేంద్రంగా ఉన్న నాగులదిన్నె దగ్గర హద్దులు దాటించేసుకుని జిల్లా మిగతా 2లో





నకిలీ ఎరువుల రవాణా జరుగుతున్న నాగులదిన్నె వంతెన ఇదే

# నంద్యాల ప్రత్యేకం..


నంద్యాల సబ్ రిజిస్ట్రార్ -1 అబ్దుల్ సత్తార్

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ బదిలీల్లో నంద్యాల జిల్లా ప్రత్యేకతనుచాటుకుంది.ప్రభుత్వం జారీ చేసిన బదిలీ సర్క్యులర్‌ను జిల్లాలో అమలుకు నోచుకుంది. పొరుగు జిల్లాలో సర్క్యులర్ అమలుకు నోచుకోలేదు.ఉమ్మడి కర్నూలు జిల్లాలోని గ్రేడ్ -1 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి గ్రేడ్ -2 మిగతా 2లో


నంద్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

- గ్రేడ్-1 సబ్ రిజిస్ట్రార్ స్థానంలో గ్రేడ్-2 సబ్ రిజిస్ట్రార్
- నంద్యాల జిల్లాలో బదిలీ సర్క్యులర్ అమలు
- పొరుగు జిల్లాలో అమలుకు నోచుకోని సర్క్యులర్
- కొత్త రిజిస్ట్రార్ రాకతో.. కార్యాలయానికి నూతన హంగులు
- రూ.2 లక్షలు పై మాటే-ఖర్చు ఎవరిది..
- సబ్ రిజిస్ట్రార్-1కు డిఐజి పిలుపు

## నా పేరు చెప్పుకొని బెదిరిస్తే
# పోలీసులకు ఫిర్యాదు చేయండి

- రాష్ట్ర మంత్రి టీజీ.భరత్


మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి టీజీ.భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** తన పేరు చెప్పుకొని ఎవరైనా బెదిరింపులకు పాల్పడిస్తే వారిపై వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత అన్నారు. తన పేరును వాడుతూ డబ్బుల కోసం బెదిరిస్తున్నట్లు వస్తున్న కథనాలపై మంత్రి టీజీ భరత్ ఘాటుగా స్పందించారు. చట్టవిరుద్ధమైన మిగతా 2లో

## ప్రభుత్వ కార్యాలయాలను
# పరిశుభ్రంగా ఉంచుకుందాం

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా

సూర్య



# నంద్యాల ప్రత్యేకం..

(మొదటి పేజి తరువాయి)

సబ్ రిజిస్ట్రార్‌ను సబ్ రిజిస్ట్రార్ -1గా నియమించడం ఆ శాఖలో దుమారాన్ని రేపుతుంది. కొత్త సబ్ రిజిస్ట్రార్ రాకతో కార్యాలయంలో నూతన హంగులు సంతరించుకున్నాయి. సుమారు రూ. 2 లక్షలకు పైగా ఖర్చు పెట్టి కార్యాలయంలో మార్పులకు శ్రీకారం చుట్టారు. ఆ ఖర్చు ప్రభుత్వంపై భారం పడుతుందా లేక ఆ ఖర్చును ఎవరూ భరించాలన్నదానిపై జిల్లాలో చర్చ జరుగుతుంది. నంద్యాల సబ్ రిజిస్ట్రార్ రాక - కార్యాలయం కిటకిట అన్న శీర్షికన సూర్య వార్తా కథనం ఆ శాఖలో ప్రకంపనలను సృష్టిస్తుంది. ఒక సబ్ రిజిస్ట్రార్ బదిలీపై వస్తే రెండు రోజుల పాటు సంబరాలు జరగడం ఆ శాఖలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టినట్లుంది. ఇదే అంశాన్ని సూర్య వెలుగులోకి తేవడంతో ఆ శాఖ డిఐజి నంద్యాల సబ్ రిజిస్ట్రార్‌గా బదిలీపై వచ్చిన సత్తార్‌ను కర్నూలుకు పిలిపించుకున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. గ్రేడ్ -1 సబ్ రిజిస్ట్రార్ స్థానంలో గ్రేడ్ -2కు చెందిన సబ్ రిజిస్ట్రార్‌ను బదిలీపై నియామకం జరగడంతో ఆ శాఖ రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు జోన ల్ స్థాయి ఉన్నతాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో సాధారణ బదిలీలు వివాదాస్పదంగా మారడంపై మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది..

రాయలసీమ జిల్లాలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో సాధారణ బదిలీల ప్రక్రియ ముగిసింది. నంద్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గ్రేడ్ -1 సబ్ రిజిస్ట్రార్ సునంద ఐజి కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో ఆళ్ళగడ్డ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గ్రేడ్ -2 సబ్ రిజిస్ట్రార్ అబ్దుల్ సత్తార్‌ను గ్రేడ్-1 నంద్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి బదిలీపై వచ్చారు. నంద్యాల కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ -1, 2లుగా పని చేస్తున్న సునంద, వనితా లక్ష్మీలకు రెండేళ్ళు పూర్తి కావడంతో బదిలీ అయ్యారు. ఆ శాఖ బదిలీల ప్రక్రియలో భాగంగా రెండు సంవత్సరాలు పూర్తయిన వారు బదిలీల జాబితాలోకి వస్తారని సర్క్యూలర్ జారీ చేసింది. నంద్యాల జిల్లాలో పూర్తి స్థాయిలో అమలు చేసిన ఉన్నతాధికారులు ఆ శాఖ డిఐజి పరిధిలోని అనంతపురం జిల్లాలో మూడు సంవత్సరాలు పూర్తయిన ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లను బదిలీ చేయకపోవడం వెలుగులోకి వచ్చింది. పామిడి, గుంతకల్లు సబ్ రిజిస్ట్రార్లు మూడు సంవత్సరాలు పూర్తయినా వారిని బదిలీ చేయకపోవడం ఆ శాఖలో చర్చ జరుగుతుంది. ఇకపోతే నంద్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని నూతన హంగులతో తీర్చిదిద్దుతున్నారు. సబ్ రిజిస్ట్రార్ -1 క్యాబిన్‌ను తీర్చిదిద్దారు. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన స్టాంప్‌ల విక్రయ సీటును మరో చోటికి మార్చారు. బదిలీపై నంద్యాలకు ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు వచ్చినా రిజిస్ట్రేషన్లు మందగించాయి. పాత సబ్ రిజిస్ట్రార్ సునంద కొత్త సబ్ రిజిస్ట్రార్ సత్తార్‌కు చార్జీ అప్పగించకపోవడంతో ఆయన రిజిస్ట్రేషన్లకు దూరంగా ఉన్నారు.

సబ్ రిజిస్ట్రార్ -2 చంద్రమౌళి మూడు రోజుల క్రితం విధుల్లో చేరి సెలవు పెట్టారు. ఆయన స్థానంలో సీనియర్ అసిస్టెంట్ గోపాల్ సబ్ రిజిస్ట్రార్ -2గా ఇన్‌చార్జి బాధ్యతలను నిర్వహిస్తున్నారు. సూర్య వార్తా కథనంతో డిఐజి నంద్యాల సబ్ రిజిస్ట్రార్ -1 సత్తార్‌ను కర్నూలుకు పిలుపుచుకున్నట్లు తెలుస్తోంది. విధుల్లో చేరిన సమయంలో కార్యాలయంలో రెండు రోజుల పాటు వేడుకలను నిర్వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. సబ్ రిజిస్ట్రార్ -1 నియామకంపై రాష్టస్థాయి ఉన్నతాధికారులతోపాటు ముఖ్యమంత్రి, ఆ శాఖ మంత్రి కార్యాలయానికి ఫిర్యాదులు అందినట్లు తెలుస్తోంది. మరి ఉన్నతాధికారులు గ్రేడ్ -1 సబ్ రిజిస్ట్రార్ స్థానంలో గ్రేడ్-2 సబ్ రిజిస్ట్రార్ నియామకంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

# నకిలీ బయో మందల రవాణాకు రాదారి నాగులదిన్నె వారధి

(మొదటి పేజి తరువాయి)

పశ్చిమ ప్రాంతంలో వారి వ్యాపారాలను మూడుపూలు ఆరుకాయలుగా మలుచుకున్నారు. అన్నదాతల నిరక్షరాస్యత ఆసరా సాగుతున్న రసాయినిక ఎరువుల్లో నకిలీ బయో యుద్ధంపై ఏ అధికారి అయినా పట్టించుకున్న పాపాన పోలేదు. కనీసం బయో మందుల వాడకం వల్ల జరిగే నష్టాలు అన్నదాతలకు అవగాహన కూడా తూతూ మంత్రంగా చేపట్టడం అక్కడికు చేతులు దులుపేసుకోవడం పర పాటిగా మార్చుకున్నారు. తెలంగాణ నుండి జరుగుతున్న బయో మందులను అరికట్టాల్సిన అదికారులు చోద్యం చూడటంతో రైతులకు తీవ్ర పంట నష్టాలు వాటిల్లుతున్నాయి. అంతేకాక ప్రజారోగ్యంపై పెను ప్రమాదం సంతరించుకుంటుంది. అంతా చీకటి వ్యాపారంగా కొనసాగుతున్న బయో మందుల నిర్వాకంపై సరిహద్దున నెలకున్న చెక్‌పోస్టులు కూడా చేతులు ఎత్తెసాయ అంటే అ ప్రాంతంలో జరుగుతున్న వ్యాపారాలనుఏ బట్టి అంతే అనే సమాదానం దొరుకుతుంది. నాగులదిన్నె వంతెన గుండా తెలంగాణా నుండి బయో మందులు కేంద్రం అతి సమీపంలో ఉన్నట్లు సమాచారం అక్కడి నుండి ఓ నాగులదిన్నె వ్యాపారి ఎమ్మిగనూరు, నందవరం, ఆదోని, మంత్రాలయం ప్రాంతాలకు చీకటి సమయాల్లో చేరవేస్తున్నారని , ఆ వ్యాపారి తో వ్యవసాయ శాఖ అధికారులు చేతులు కలిపారన్న అనుమానాలు తుంగభద్ర తీరం రైతులు వ్యక్తం చేస్తున్నారు.

**కింది స్థాయి నుండి పైకి చేరుతున్న మామూళ్లు :** రైతులు ఏమైపోయినా పర్వలేదు అనుకుంటున్నారో అధికార గణం కాని ముడుపులు కింది స్థాయి నుండి పై స్థాయి వరకు మామూళ్లు అందుతున్నా అంటే అక్కడి వ్యాపారులు చేస్తున్న వ్యాపారాలు చూస్తే అంతెగా అన్నట్టుగా కనిపిస్తుందని ప్రజాసంఘాలు ఆవేదన చెందుతున్నాయి. ఇకనైనా అక్రమంగా రవాణా అవుతున్న బయోమందులపై జిల్లా అధికారులు చర్యలు చేపట్టి కర్షకలోకాన్ని ఆదుకోవాలని డిమాండ్ కొనసాగుతుంది. మందుల దుకాణాలపై వ్యవసాయ శాఖ అధికారుల అజమాయిషీ కరువు అయిన నేపద్యంలో కూడా ఇలాంటి నకిలీలు రైతుల నష్టలకు కష్టాలకు తోడుగా నిలుస్తాయి.

# వేముగోడు, హెచ్.కైరవాడి గ్రామాలలో డెంగ్యూ కేసులు నమోదు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వేముగోడు, హెచ్ కైరవాడి గ్రామాలలో ఇద్దరి వ్యక్తులకు డెంగ్యూ వ్యాధి సోకినట్లు జిల్లా మలేరియా యూనిట్ అధికారి నూకరాజు తెలిపారు. దీంతో గురువారం గోనెగండ్ల వైద్యధికారులు, జిల్లా మలేరియా అధికారి నూకరాజు వేముగోడు,హెచ్.కైరవాడి గ్రామాలను చేరుకొని డెంగ్యూ వ్యాధి సోకిన వారి ఇండ్లలో దోమలు ప్రభలకుం డా మందును పిచికారి చేశారు. అలాగే వీదిలోని వారికి రక్త పరీక్షలు నిర్వహించారు. అలాగే వ్యాధి గ్రస్తుల ఇండ్ల పరిసరాలలో దోమలు ప్రభలకుండా పెరిత్రియం ద్రావణంను పిచికారి చేయించారు. గ్రామంలోని పలు వీదులలో మురుగునీరు నిలువ ఉన్న ప్రాంతంలో దోమల నివారణ మందును పిచికారి చేశారు. గ్రామంలో ఎవరైనా అనారోగ్యం ఉన్నట్లు తెలిస్తే వెంటనే గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రికి రావాలిని వైద్యసిబ్బంది గ్రామస్థులకు సూచించారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఆశా వర్కర్లు వెళ్లి



గ్రామంలో మురికినీటి శుభ్రం చేస్తున్న పంచాయతీ సిబ్బంది

లార్వా పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సాయిబాబా, వైద్యసిబ్బంది ఆశా వర్కర్లు, పం చాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# నా పేరు చెప్పుకొని బెదిరిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయండి

(మొదటి పేజి తరువాయి)

కార్యకలాపాలను తాను ఎప్పటికీ ప్రోత్సహించనన్నారు. నిజాయితీగా ఉంటూ దశాబ్దాలుగా ప్రజాక్షేత్రంలో ఉన్నామని, తన పేరును దుర్వినియోగం చేస్తూ ప్రజలను, ఇతర వర్గాలను ఇబ్బందులు పెడితే సహించబోనన్నారు. తాము ఏ పని చేసినా పారదర్శంకగా ఉంటుందని, ఇది ఎప్పటికీ ఇలాగే కొనసాగుతుందన్నారు. ప్రజలందరూ ఇది గుర్తుంచుకోవాలన్నారు. అవినీతిపరులు, అక్రమార్కుల నుంచి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా ముందుకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అన్యాయాన్ని ఉపేక్షించేది లేదు

(మొదటి పేజి తరువాయి)



అల్లరి మూకలు, ఫ్యాక్షన్ చరిత్ర కలిగిన వారిపై గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. రాబరీ, డెకాయింటి వంటి గ్రేవ్ కేసులపై దర్యాప్తు పకడ్బందీగా చేయాలన్నారు. కేసులు నమోదు చేసే సమయంలో నిజనిర్ధారణ చేయాలన్నారు. బాధితుడికి న్యాయం చేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలతో సత్సంధాలు పెంచుకోవాలన్నారు. పోలీసుస్టేషన్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం ఆయా శాఖల్లో మంచి సేవలు అందించిన పోలీసు అధికారులకు ప్రశంసపత్రాలు, రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జునరావు, డీఎస్పీలు వెంకటరామయ్య, శ్రీనివాసాచారి, సోమన్న, ఉపేంద్రబాబు, శ్రీనివాసరావు, ట్రైనీ డీఎస్పీ ధీరజ్, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# ఇంటి పోరు..

(మొదటి పేజి తరువాయి)

ఎమ్మెల్యే గెలవకముందు పార్థసారధి ఒక రకంగా ఉండేవారు. గెలిచాక మరో రకంగా మారిపోయారని ఆవేదన చెందుతూ, ప్రకాష్ జైన్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని వేదికగా చేసుకొని ఆదోనిలో ఓటు లేని వ్యక్తిని గెలిపించి తప్పు చేశామని బాధ పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ఎమ్మెల్యేగా గెలిచిన పార్థసారధి పార్టీ కార్యకర్తలను పట్టించుకోవడం లేదని నిప్పులు చెరిగాయి. పార్టీ కోసం పార్టీ కార్యకర్తలను త్వరలో తాను సొంత ఖర్చులతో వ్యక్తిగత కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన బహిరంగంగానే తన అభిప్రాయాన్ని వెల్లబుచ్చుతున్నారు. ఇద్దరి మధ్య వివాదం ఎంత దూరం వెళ్తుందో..ఏ ముప్పు తెచ్చి పెడుతుందోనని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆ నేతల మధ్య కాషాయ దళం కుమిలిపోతుంది.

## శ్రీ గురు బృందావనం దర్శనం మహా పుణ్య భాగ్యం





**మంత్రాలయం, మేజర్ న్యూస్ :**

శ్రీ గురు రాఘవేంద్ర స్వాములు కోవెల.. నిజ బృందావనం దర్శనం మహా పుణ్యఫలం.. మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనం గురు వారం భక్తులు రద్దితో మంత్రాలయం వీధులన్నీ పులకించియి.. పవన తుంగభద్ర తీరం గోవిందా నామం తో పవనం చెందింది.. శ్రీ మఠం పీఠధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులు మూల రాములకు విశిష్ట పూజలు చేపట్టారు. స్వాముల వారి బృందావనం కు మహా పంచామృతాభిషేకం.మహా మంగళ హారతి చేపట్టారు. భక్తులు వివిధ పూజ సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాయల వారి బృందావనం దర్శించుకొన్నారు. పల్లకి సేవ కార్యక్రమంలో భక్తి శ్రద్ధాల తో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో రాయల వారు ఉత్సవ మూర్తిగా భక్తులకు గజవాహనము రజత రథోత్సవము స్వర్ణ రథోత్సవము నవరత్న రథోత్సవాలతోపాటు పల్లకిసేవలో లోదర్శన భాగ్యం కల్పించారు. సాయం త్రం స్వాములవారికి ఊంజల సేవ గావించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ జోషి నరసింహామూర్తి వ్యాసరాజ ఆచార్, తదితరులు పాల్గొన్నారు.


**పాస్‌పోర్టు పోయినది**

నంద్యాల జిల్లా ఉయ్యాలవాడ మండలం ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన గరిక వెంకటజయవర్ధన్‌రెడ్డి S/O గరిక రాజగోపాల్‌రెడ్డికి చెందిన పాస్‌పోర్టు18/09/2024వతేదీన ఆళ్ళగడ్డం పట్టణం నుంచి ఉయ్యాలవాడకు మోటార్ బైక్‌పై వస్తుండగా మార్గమధ్యలో ఎక్కడో పడిపోయింది. పాస్‌నెంబర్: A 1798345 Date of issue 10/11/2008. ఈ పాస్‌పోర్టు దొరికిన వారు ఈ నెంబరుకు ఫోన్ చేయగలరని మనవి.

సెల్ : 9652056578.


## సమాచార హక్కు చట్టంపై అవగాహన

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** సమాచారహక్కు చట్టం2005 ఆర్‌టిఐ యాక్టు పై అవగాహన కలిగి ఉండాలని ఏడిఏ మోహన్ విజయ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక ఏడిఏ కార్యాలయంలో నియోజకవర్గం మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులకు సమావేశం నిర్వహించారు.

# హెచ్ఐవి పాజిటివ్ బాధిత చిన్నారులకు కిట్ల పంపిణీ

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల శ్రీరామకృష్ణ డి3గ్రీ కళాశాలలో గురువారం హెచ్ఐవి పాజిటివ్ బాధిత చిన్నారులకు న్యూట్రిషన్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షత నిర్వహించారు. ముఖ్య అతిథులుగా క్లస్టర్ పోగ్రాం మేనేజర్ వెంకటరత్నం, జిల్లా మెడికల్ చెకప్ అధికారి దేవి శంకర్‌గౌడ్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా వెంకటరత్నం మాట్లాడుతూ హెచ్ఐవి పాజిటివ్ బాధిత చిన్నారులు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ ఉండాలని ఆరోగ్య తీవ్రత గురించి సకాలంలో టెస్టులు చేయించుకుని మందులు వాడాలని హితవు పలికారు. దేవి శంకర్ గౌడ్ మాట్లాడుతూ హెచ్ఐవి బాధిత చిన్నారులకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేస్తూ ఉంటామన్నారు. సకాలంలో చికిత్స తీసుకోవాలని దాని కొరకు తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలన్నారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి ఎంతో సేవా తత్పరతతో హెచ్ఐవి పాజిటివ్ బాధిత చిన్నారులకు దాదాపు 50మందికి ఉచితంగా మందులు, పౌష్టికాహార పదార్థాలు అందజేయడం గొప్ప విషయమన్నారు. కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి



హెచ్ఐవి పాజిటివ్ బాధిత చిన్నారులకు కిట్లను అందజేస్తున్న దృశ్యం

మాట్లాడుతూ హెచ్ఐవి పాజిటివ్ బాధిత చిన్నారులు వాళ్ళకు తెలియకుండానే వ్యాధికి గురయ్యారని వారు ఎక్కడ వివక్షకు లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో అందరితో పాటు బాగా చదువుకుని సమయానికి మందులు వేసుకుంటూ మంచి పౌష్టికాహారం అందించినప్పుడు వారు కూడా సమాజంలో గొప్ప వ్యక్తులుగా ఎదగడానికి వారి జీవిత కాలంను పెంచినవారమవుతామన్నారు. ఈకార్యక్రమంలో ప్రసాద్, సుధారాణి, సుజాత, నాగమణి, ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## క్రైమ్ స్పాట్

### విద్యుత్‌షాక్‌తో బెంగుళూరు వాసి మృతి..!

**ఎమ్మిగనూరుటౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు పట్టణంలోని బుధవారం అర్ధరాత్రి సమయంలో విషాదం చోటు చేసుకుంది. శివ సర్కిల్ సమీపంలో నూతనంగా ఎల్లో మెటల్ గోల్డ్ లోన్ బ్యాంకు ఏర్పటు చేస్తున్నారు. ఆ బ్యాంకు కు సంబదించిన లైటింగ్ బోర్డు ను బయట భాగంలో ఏర్పటు చేస్తున్న సమయంలో ఒక్కసారిగా విద్యుత్ షాక్ తగిలి మహమ్మద్ మొయిన్ బాషా (21) అనే యువకుడు పైన నుండి కింద పడ్డాడు. వెంటనే పక్కనే ఉన్న



కొంతమంది ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు పరీక్షించి మొయిన్ మృతి చెందినట్లు ధ్రువీకరించారు.అయితే మహమ్మద్ మొయిన్ బాషా బెంగుళూరుకు చెందిన యువకుడుగా బ్యాంకు బోర్డింగ్స్ ఏర్పాటు నిమిత్తం ఎమ్మిగనూరుకు వచ్చినట్లు బ్యాంకు సిబ్బంది తెలిపారు. ఘటనపై పట్టణ పోలీసులు సంఘటన స్టలాన్ని చేరుకొని విచారణ చేపట్టారు.

### బధిరులు మనోధైర్యంతో

# అన్ని రంగాల్లో విజయం సాధించాలి

**– విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రయిజ్‌ఫాతిమా**



పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** బధిరులు మనోధైర్యంతో అన్ని రంగాల్లో విజయం సాధించాలని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రయిజ్‌ఫాతిమా పేర్కొన్నారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ బధిరుల దినోత్సవాన్ని విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమ పథకాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రయిత్‌ఫాతిమా మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఎదగాలన్నారు. అంతకుముందు జిల్లా పరిషత్ నుంచి పాతబస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాల్మన్‌రాజు, ఖాజా, వాసుదేవరెడ్డి, సాదిక్‌బాష, షుకుర్‌బాష,, రాఘువేంద్ర పాల్గొన్నారు.

### దిశ ఒన్‌స్టాప్ కేంద్రం

# పరిశీలన

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకటశేషాద్రి గురువారం నగరంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో ఉన్న దిశ ఒన్ స్టాపు కేంద్రాన్ని తనిఖీ చేశారు. కార్యాలయానికి సంబంధించి రికార్డులను పరిశీలించారు. అక్కడి సౌకర్యాలు, పరిశుభ్రతను తనిఖీ చేశారు. ఉచిత న్యాయ సహాయాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

# దరఖాస్తులకు ఆహ్వానం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** పారామెడికల్ కోర్సులకు సంబంధించి 2వఫేజ్ అడ్మిషన్లుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ చిట్టినరసమ్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డార్క్‌రూమ్, డీఎంఐఊటీ, డీఆర్‌జీఏ, డీఏఎన్ఎస్, డీఎంఎల్‌టీ కోర్సులలో సీట్లు ఖాళీగా ఉనానయన్నారు. వచ్చే నెల 7వతేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వచ్చే నెల 9వతేదీన కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

### జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు

# అలసందగుత్తి జెడ్పిహెచ్ఎస్ విద్యార్థి ఎంపిక

**ఆదోనిరూరల్, మేజర్‌న్యూస్ :** ఆదోని నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో అలసందగుత్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని వెంకటేశ్వరమ్మ అండర్ 14 జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గిరిజాదేవి పేర్కొన్నారు. స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 24, 25వ తేదిలలో ఆదోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు వెంకటేశ్వరమ్మ ఎంపిక కావడం పట్ల వ్యాయామ ఉపాధ్యాయుడు లేకపోయినా శ్రద్ధ చూపించి, విద్యార్థులను క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు కృషి చేసిన డ్రాయింగ్ ఉపాధ్యాయుడు కీరాను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగప్రసాద్, శిరీష, మౌలాలి, శశికాంత్, జానకి, అంజినమ్మ, పెద్దయ్య, సుజాత, రాధ, సాజిదా సుష్మ, తదితరులు పాల్గొన్నారు.



# నేర నివారణే లక్ష్యం...

**– జిల్లాలో 5రోజులుగా స్పెషల్ డ్రైవ్**

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో నేర నివారణే లక్ష్యంగా విజిబుల్ పోలీస్, ఎన్‌ఫోర్స్‌మెంట్ పనులు జరగాలని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా గత ఐదు రోజులుగా సంబంధిత అధికారులు విజిబుల్ పోలీస్, ఎన్‌ఫోర్స్‌మెంట్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అసాంఘిక కార్యకలాపాలను మట్కా, పేకాట, అక్రమ మద్యం, ఇసుక, బహిరంగ మద్యపానం, రోడ్డు ప్రమాదాల నివారణకు వాహన చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేశారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో గల అధికారులు సిబ్బందితో కలిసి 92 డ్రంకన్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి 64 వాహనాలను సీజ్ చేశారు. డోన్ సబ్ డివిజన్ పరిధిలో కోడి పందాలు అడుతున్న 7మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి మోటార్ సైకిళ్లు, పందెంకోళ్లు, నగదును స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడే 48మందిని అరెస్టు చేసి 6 కేసులు


డ్రంకన్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న టూటౌన్ ఎస్ ఐ సుధాకర్‌రెడ్డి

నమోదు చేసి రూ. 1. 2లక్షలను స్వాధీనం చేసుకున్నారు. నాటుసారా స్థావరాలపై, విక్రయదారులపై దాడులు చేసి 37మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి నాటుసారా, క్వార్టర్ బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. రేషన్‌బియ్యం తరలిస్తున్న ఆటోను సీజ్ చేసి 12 బ్యాగ్‌ల బియ్యం స్వాధీనం చేసుకున్నారు. బహిరంగంగా మద్యం సేవించే వారిని అదుపులోకి తీసుకుని 417కేసులు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎలాంటి వారైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# యనకండ్లలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం


కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** బనగానపల్లె మండల పరిధిలోని యనకండ్ల గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. 100రోజుల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను జనసేన పార్టీ నాయకులు భాస్కర్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు మదన్‌గోపాల్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, టీడీపీ జనసేన నాయకుడు ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. రాష్ట్రాన్ని అభివృద్ధివైపు నడిపిస్తూ సంక్షేమాన్ని అందిస్తూ ప్రభుత్వం మన్ననవలు పొందుతుందని ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలచేత పిలిపించుకుంటుందని తెల్పుతూ కరపత్రాలు పంపిణీ చేశారు.

# బ్రిడ్జ్‌ను ఢీకొని లారీ దగ్ధం

- క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్
- గంటపాటు నరకయాతన
- ప్రమాదం నుంచి రక్షించిన ఎస్సై రమేష్‌రెడ్డి



**చాగలమర్రి, మేజర్‌న్యూస్ :** మండలం లోని మద్దూరు గ్రామ సమీపంలో 40 వ జాతీయ రహదారి పై గల బ్రిడ్జి ని డీ కొని లారీ దగ్ధమైన సంఘటన గురువారం తెల్లవారుఝామున చోటు చేసుకుంది. బనగానపల్లె నుండి సిమెంట్ లోడుతో తమిళనాడు కు వెలుతున్న టిఎన్ 52 పి7034 అను నెంబర్ గల లారీ వెనుక టైర్ పంచర్ అవడంతో అదుపు తప్పి మద్దురు మెట్ట



సమీపంలో హైవే పైన గల బ్రిడ్జికి డీ కొట్టడం జరిగింది. వెంటనే మంటలు చెలరేగి దగ్ధమైంది. సమాచారం అందుకున్న ఆళ్ళగడ్డ అగ్ని మాపక దళం సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ వేలుమురుగన్ క్యాబిన్ లో ఇరుక్కుపోవడంతో దాదాపు గంటసేపు పోలీసులు, టోల్ ప్లాజా సిబ్బంది కష్టపడి డ్రైవర్‌ను బయటకు తీసారు. ఈ ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డ




డ్రైవర్‌ను స్థానిక కేరళ వైద్యశాల కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ రమేష్ రెడ్డి తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే చాగలమరి ఎస్సై రమేష్ రెడ్డి స్పందించి మంటలు అర్పి వేయడంతో భారీ ప్రమాదం తప్పించడం జరిగింది దీంతో ఎస్ఐ రమేష్ రెడ్డిని పలువురు అభినందించారు

# లింగాకర్షక బుట్టల ద్వారా చీడపీడలను నివారించవచ్చు

**– పొలంబడి కార్యక్రమంలో ఏఓ విష్ణువర్ధన్ రెడ్డి**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పంటల్లో చీడ, పీడల ఉధృతిని తెలుసుకొనేందుకు లింగాకర్షక బుట్టలను వాడడం ద్వారా తెలుసుకోవచ్చని వాటి ఉధృతిని బట్టి అవసరమైన మందులు వాడడం వల్ల తెగుళ్ళ భారి నుంచి పంటలను కాపాడుకోవచ్చని మండల వ్యవసాయాధికారి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం సంజీవ నగర్ తాండాలో వరిపంటపై రైతులకు పొలంబడి కార్యక్రమాన్ని వ్యవసాయాధి కారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ వరి పంటల సాగులో చీడ, పీడల ఉధృతిని తెలుసుకునేందుకు ప్రతి రైతు పొలాల వద్ద లింగాకర్షక బుట్టలను వాడాలన్నారు. ఎకరాకు 5-10 బుట్టలకు వరకు ఏ ర్పాటు చేసుకోవాలని, లింగాకర్షక బుట్టల మగరెక్కల పురుగును ఆకర్షించి ఆడ పురుగుకు గుడ్లు పెట్టే అవకాశం లేకుండా ఇవి పనిచేస్తాయని అన్నారు. అలాగే వరి పంటలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా అగ్గి తెగులు వచ్చే అవకాశం ఉందని , దీని నివారణకు వరి రైతులు ట్రైసైక్లోజోల్ మందును ఎకరాకు 120 గ్రాములు లేదా కాసుగమైసిన్ మందును ఎకరాకు 400-600మిల్లీ లీటర్ల చొప్పున పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



పొలంబడి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఓ విష్ణువర్ధన్ రెడ్డి

# కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మంచి

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మంచి జరుగుతుందని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, యూనిట్ ఇన్‌ఛార్జి వై.రామేశ్వరరెడ్డి అన్నారు. గురువారం అంబేద్కర్‌నగర్, సంతోష్‌నగర్, కొండారెడ్డినగర్, స్టాంటన్‌పురం, మమతానగర్‌లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల హామీలను అమలు చేసిందన్నారు. రానున్నరోజుల్లో మరిన్ని పథకాలు అమలు చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడం జరుగుతుందన్నారు. అనంతరం ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అతికించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సెక్రటరీలు హరితరెడ్డి, మహమ్మద్‌వలి, రుక్మిణి, చరణ్‌పాల్, ఆదిలక్ష్మి, బూత్ ఇన్‌ఛార్జి ఈశ్వర్‌రెడ్డి, సుంకులమ్మ పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న దృశ్యం

# విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**ఇంఛార్జ్ ప్రోగ్రాం అధికారి డా. కాంతారావునాయక్**

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్:-** విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఇంచార్జ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కాంతారావు నాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో వైద్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఆరోగ్య పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాంతారావు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత శుభ్రత పాటించాలని, శారీరక ఆరోగ్యంతోపాటు ఆహార అలవాట్లు,ఆహారం తీసుకునే ముందు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలి సూచించారు. విద్యార్థు లకు వచ్చే సంక్రమిత, అసంక్రమిత వ్యాధులతో పాటు, సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రక్తహీనత బలహీనంగా ఉన్న విద్యార్థినులకు ఐరన్ టాబ్లెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సయ్యద్ రాఫీ, పిహెచ్‌ఎన్ మాధవి, ఎమ్ ఎల్ హెచ్ పి మనీషా, బాల సుబ్బమ్మ, ఏఎన్ఎమ్ దేవమ్మ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



గుడ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ కాంతారావు నాయక్

# ప్రజలు మెచ్చేలా కూటమి ప్రభుత్వ పాలన

**టిడిపి నాయకుడు వెంగళరెడ్డి పేట శ్రీను**



ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో టిడిపి నాయకులు

**బండి ఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలు మెచ్చేలా పరిపాలన సాగిస్తున్నారని వెంగళరెడ్డి పేట టిడిపి నాయకులు శ్రీను తెలిపారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం ఏర్పడి 100 రోజుల అయినా సందర్భంగా వెంగళరెడ్డి పేట గ్రామంలో టిడిపి నాయకులు శ్రీను ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతి ఇంటి దగ్గరికి సచివాలయ అధికారులతో వెళ్లి కరపత్రాలు అందజేసి, స్టిక్కర్లు అంటించారు.100 రోజుల వ్యవధిలోనే నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి బండి ఆత్మకూరు మండలంలో దాదాపు 2 కోట్లుపైగా నిధులతో గ్రామాల్లో సీసీ రహదారుల ఏర్పాటుకు మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామగోపాల్ రెడ్డి, సచివాలయ సిబ్బంది,టిడిపి నాయకులు తోట శ్రీనివాసులు, రామకృష్ణ,లక్ష్మిరెడ్డి, చిన్న ఉసేనయ్య ,కాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి, చెడు స్పర్శలపై అవగాహన కలిగి ఉండాలి



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** బాలికలు మంచి, చెడు స్పర్శలపై అవగాహన కలిగి ఉండాలని ఆర్‌బీఎస్‌కే పీవో హేమలత అన్నారు. గురువారం మండల పరిధిలోని లక్ష్మీపురం కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినిలకు మంచి, చెడు స్పర్శలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భుజం తట్టడం, తలమీద ఆశీర్వదించడం, కరచాలనం చేయడం మంచి స్పర్శలన్నారు. అలా కాకుండా చాతి, పెదాలు, మెడ, నడుము, నడుము కింద భాగాలను తాకడం చెడు స్పర్శలన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడినట్లు బాలికలు దూరంగా వెళ్లాలని, తమ తల్లిదండ్రులకు గాని, ఉపాధ్యాయురాలి దృష్టికి తీసుకెళ్లాలన్నారు. మహిళా పోలీసు పద్మావతమ్మ మాట్లాడుతూ బాలికల కోసం ఫోక్సో చట్టం రూపొందించడం జరిగిందన్నారు. బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో చంద్రశేఖర్‌రెడ్డి, కేజీబీవీ కళాశాల ప్రిన్సిపా ఉమాదేవి, ఆశాకార్యకర్త మాధవి పాల్గొన్నారు.

# పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పూడిచెర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ ఓంకార్ యాదవ్ ఆకస్మికంగా గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు ఉపాధ్యాయుల హాజరు విద్యా ప్రమాణాలు మధ్యాహ్న భోజనం మరియు స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ పై సమీక్ష చేశారు. పదవ తరగతి విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణత సాధించేలా చూడాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రధానోపాధ్యాయురాలికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్ఎల్‌సి ప్రోగ్రామ్

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నగరంలోని కేవీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం ఎస్ఎల్‌సీ ప్రోగ్రామ్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రైవేటు పాఠశాలల జిల్లా అధ్యక్షుడు, ఆదిత్య స్కూల్ కరస్పాండెంట్ వాసుదేవయ్య, విజేత స్కూల్ కరస్పాండెంట్ శేఖర్, లీడ్ అకాడమీ అడ్వైజర్ కిషోర్ వారణాసి, ముజ్జామిల్‌బాష, కేవీఆర్ .పాఠశాల కరస్పాండెంట్ సాధు శ్రీనివాసరెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన మోడల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి కాలంలో విద్యార్థుల్లో దాగి ఉన్న విజ్ఞాన సంపదను వెలికితీయడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, కో-ఆర్డినేటర్ జయలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



నమూనాలను పరిశీలిస్తున్న దృశ్యం

# పంచాయతీ కార్యదర్శులకు స్థానచలనం

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** ఉద్యోగుల సాధారణ బదిలీల్లో భాగంగా పంచాయతీ శాఖలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు స్థాన చలనం కలిగిందని ఎంపీడీవో గురువారం తెలిపారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో

# నియోజకవర్గ స్థాయి క్రీడలు

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయి క్రీడలను జీవిఆర్ జెడ్ పి హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు గురువారం ప్రధానోపాధ్యాయులు తైమూరు భాష తెలిపారు. శనివారం నుండి ప్రారంభం కానున్న క్రికెట్, షాటపుట్, కోకో, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, లాంగ్ జంప్, హై జంప్, వంటి ఆటల పోటీల్లో ఆసక్తి కనబర్చే కోడుమూరు, గూడూరు, బెల్గల్ మండలాల్లోని బాలురు, బాలికలు తమ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులతో సంప్రదించి నియోజకవర్గ స్థాయి క్రీడలలో పాల్గొనవలసినదిగా నియోజకవర్గ క్రీడా కో ఆర్డినేటర్ శ్రేయ, సురేంద్ర నాయుడులు తెలిపారు. 28/9/2024 న ఉదయం 10 గంటలకు ప్రారంభం అయ్యే నియోజకవర్గస్థాయి క్రీడలలో తమ ప్రతిభని కనబర్చి గెల్చిన విజేతలు జిల్లా స్థాయి క్రీడలలో పాల్గొనుటకు అవకాశం ఉంటుందని వారు తెలిపారు. నియోజకవర్గస్థాయి క్రీడలని ప్రారంభించి ఎం ఎల్ ఏ బొగ్గుల దస్తగిరి విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తారన్నారు. బాలికలకు నియోజకవర్గస్థాయి క్రీడలు 30/9/2024 వ తేదీ నుండి ప్రారంభం అవుతాయని అన్నారు.

# వాహనదారులకు ఇన్సురెన్స్ అవసరం : ఎస్.ఐ

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** ప్రతి వాహనదారునికి ఇన్సురెన్స్ ఎంతో అవసరమని ఇన్సురెన్స్ వారి కుటుంబాలకు భరోసా అందిస్తుందని బనగానపల్లె ఎస్.ఐ దుగ్గిరెడ్డి అన్నారు. గురువారంనాడు బనగానపల్లె పట్టణంలోని శ్రీరామ్ ఫైనాన్స్ నందు పలుకూరు గ్రామానికి చెందిన పాండురంగ అనే వ్యక్తి ద్విచక్రవాహనాన్ని తీసుకోవడం జరిగింది. పాండురంగడు విద్యుత్‌షాక్‌తో మృతి చెందగా సమాచారం తెలుసుకున్న శ్రీరామ్ ఫైనాన్స్ మరియు శ్రీరామ్ జనరల్ ఇన్సురెన్స్ కంపెనీ లిమిటెడ్ వారు పాండురంగని మృతికి సంబంధించిన పత్రాలను తీసుకొని భీమాకు అప్లై చేశారు. అందులో భాగంగా నామిని అయిన అతని భార్య శిరీషకు ద్విచక్రవాహనానికి సంబంధించిన లోను పూర్తిగా మాఫీ చేసి శ్రీరామ్ జనరల్ ఇన్సురెన్స్ కంపెనీ ద్వార 7లక్షల రూపాయల చెక్కును ఎస్.ఐ దుగ్గిరెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పాండురంగడు భార్య మాట్లాడుతూ తన భర్తకి ఇన్సురెన్స్ ఉన్న విషయం కానీ ఇన్సురెన్స్ పైన అవగాహన కానీ తమకు లేవని శ్రీరామ్ ఫైనాన్స్ వారు తమకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి ఇన్సురెన్స్ వచ్చేలా చేశారన్నారు. అందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎస్.ఐ దుగ్గిరెడ్డి మాట్లాడుతూ ప్రతి వాహనదారుడికి తప్పనిసరిగా ఇన్సురెన్స్ అవసర మని ఇన్సురెన్స్ చేసుకోవడం వలన ఫ్యామిలీకి భరోసా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ రఘురామిరెడ్డి, ఎ.ఐ శివప్రసాద్ రెడ్డి, శ్రీరామ్ ఫైనాన్స్ ఉద్యోగులు పాల్గొన్నారు.



నామినికి చెక్కు అందజేస్తున్న ఎస్.ఐ దుగ్గిరెడ్డి

# 30వ వార్డు శరీన్‌నగర్‌లో ఇది మంచి ప్రభుత్వం

## ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డి హాజరు



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరం,కల్లూరు అర్బన్,30వ వార్డ్ శరీన్ నగర్ లో గురువారం టిడిపి ఆధ్వర్యంలో ఇది మంచి-ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు స్థానికులు ఘనస్వాగతం పలికారు.అనంతరం నిర్వహించిన ప్రజా వేదికలో వార్డ్ ప్రజలు సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మోడల్ ప్రాథమిక పాఠశాల,ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో సీస్ బ్రైటర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి,రాష్ట గొర్రెల పెంపకం మాజీ చైర్మన్ నాగేశ్వర రావు,బిజెపి నాయకులు బీరప్ప,వార్డ్ నాయకులు పుల్లయ్య గౌడ్,జనసేన నాయకులు తిరుమలేశు, చిరంజీవి, సుంకన్న, 31వ వార్డ్ ఇన్చార్జి శైలజయాదవ్,కార్పొరేటర్ జయరాముడు, 29వ వార్డ్ నాయకులు వీరేంద్రకుమార్, కె.శ్రీనివాసరావు, రామకృష్ణ, భాస్కర్ రెడ్డి, జనసేన పార్టీ 31వ వార్డ్ఇంచార్జ్ సునీల్, ప్రభుత్వ అధికారులు వెంకటలక్ష్మి, కృష్ణ లత, సచివాలయం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు టిడిపి కార్యకర్తలకు అండగా ఉంటా

## ఆలూరులో టిడిపి జెండా ఎగురవేయడంలో విఫలం.. తెదేపా జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి



ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్‌ను అందిస్తున్న తిక్కారెడ్డి, వీరభద్రగౌడు

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** ఆలూరు నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తలకు అండగా ఉంటానని ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు తెలుగుదేశం పార్టీకోసం కృషి చేసినా ఆలూరులో మాత్రం టిడిపి జెండా ఎగుర వేయడంలో విఫలమయ్యారని జిల్లా తెలుగుదేశం పార్టీ అద్యక్షులు తిక్కారెడ్డి అన్నారు.గురువారం చిప్పగిరి మండలంలోని రామదుర్గం గ్రామంలో టిడిపి ఇంచార్జి వీరభద్రగౌడు ఆద్వర్యంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రామదుర్గం గ్రామంలో ఇంటింట తిరుగతూ స్టిక్కర్లను అతికించారు.ఈసందర్బంగా వారు మాట్లాడుతూ వీరభద్రగౌడుకు రెండు సార్లు చంద్రబాబు టికెట్ ఇచ్చారని కాని నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగుర వేయలేకపోయారని అన్నారు. మంచి నాయకుడిని ఆలూరు నాయకులు కోల్పోతున్నారని వర్గ విభేధాలను పక్కనబెట్టి పార్టీ కోసం కృషి చేయాలని అప్పుడే మంచి భవిష్యత్తు ఉందని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు తిమ్మయ్య, సోమశేఖం నాయుడు, మండల కన్వీనర్ అశోక్ యాదవ్, హంపయ్య, గోవిందు, రవి, రాము యాదవ్, చెన్నప్ప, పులికొండ, రంగన్న, కొండా పురుషోత్తం, గోపాల్, యంకన్న, కోడిగుడ్ల రామకృష్ణ, కిష్టప్ప, అంజి, అంబన్నలు పాల్గొన్నారు.

## చిప్పగిరి మండలంలో

# పలు అభివృద్ధి పనులు

**చిప్పగిరి, మేజర్‌న్యూస్ :** చిప్పగిరి మండలంలోని పలు గ్రామాలలో డ్రైనేజి,సిసి రోడ్లు,పారిశుద్య పనులు దాదాపు 25లక్షల రూపాయలతో చేపట్టినట్లు వైసిపి మండల కన్వీనర్, ఎంపిపి భర్త జూటూరు మారయ్య తెలిపారు.నేమక ల్లు నుండి సంగాల గ్రామం వరకు డ్రైనేజికి 15లక్షలతో నిర్మాణం,చిప్పగిరి ఎస్సీ కాలనీలో 4లక్షలతో నిర్మాణం,బిసి కాలనీలో 6లక్షలతో మట్టి గుంతలు పూడ్చడం,పారిశుద్య పనులు,డేగులపాడు గ్రామంలో15హెచ్.పి మోటార్‌కు ఆరు లక్షలతో మరమత్తు పనులు, పైపు పనులు నిర్మాణం,అలాగే నగరడోణ గ్రామంలో స్మశాన వాటికకు రోడ్డు నిర్మాణం పనులు చేపట్టినట్లు వారు తెలిపారు. ఎంఎల్ఏ విరుపాక్షి సహకారంతో మండలంలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వారు తెలిపారు.

# అవుకు రిజర్వాయర్ భద్రతకు ముప్పు ఏమీ లేదు



విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎస్.ఈ వరప్రసాద్

**అవుకు, మేజర్‌న్యూస్:** అవుకు రిజర్వాయర్ భద్రతకు వచ్చిన ముప్పు ఏమీ లేదని అవుకు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఐ. ఉగ్రసేనా రెడ్డి అన్నారు. ఆయన తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి మరియు ఎస్.ఆర్.బి.సి ఎస్.ఈ వరప్రసాద్, ఈ.ఈ సురేష్ , తదితర అధికారులతో కలిసి రిబిట్‌మెంట్ కుంగిన ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ బుధవారంనాడు కుంగిపోయిన రిబిట్‌మెంట్‌ను తాత్కాలింగా సరిచేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం రిజర్వాయర్ ఎఫ్.ఆర్.ఎల్ లెవెల్ కంటే పైన రిబిట్‌మెంట్ సడలిపోవడం వల్ల రిజర్వాయర్ భద్రతకు వచ్చిన ముప్పు ఏమీ లేదని అన్నారు. రిజర్వాయర్‌లోని నీటిని తగ్గించడానికి 47వ ప్యాకేజి ద్వార గాలేరు నగరి కాల్వకు 12వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్లుగా వారు తెలిపారు. ఈ సీజన్ అయిపోయిన తరువాత నీరు పూర్తిగా తగ్గిన తరువాత ఈ రిబిట్‌మెంట్‌కు సంబంధించి పూర్తిస్థాయిలో నిర్మాణా కార్యక్రమాలు చేపట్టి పూడ్చివేయడం జరుగుతుందని అన్నారు. అందువల్ల ప్రజలు గానీ రైతులు గానీ భయపడవలసిన అవసరం ఏమీ లేదని అన్నారు. ప్రస్తుతం అవుకు రిజర్వాయర్‌కు 6వేల క్యూసెక్కులు మాత్రమే నీటి ప్రవాహం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు స్థానిక తెలుగుదేశం నాయకులు, వీరితోపాటి రాష్ట్ర ఎస్టీసెల్ అద్యక్షుడు ఎస్. వెంకట రమణా నాయక్, స్థానిక నాయకులు దంతెల రమణ, దూదేకుల తిక్కన్న, మిద్ద ప్రసాద్, తదితరులు అధికార యంత్రాంగం పాల్గొన్నారు.

# విజనరీ నేత చంద్రబాబు



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర 2047 నాటికి అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం తొలి మూడు అగ్రగామి దేశాల్లో ఒకటిగా ఆలోచన చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రపంచంలోనే గొప్ప విజన్ ఉన్న నాయకుడని టిడిపి నాయకులు విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ సంక్షోభంలోనూ సంక్షేమనందించి అభివృద్ధి ప్రారంభించి మొదటి వంద రోజుల పాలనలోనే ఇది మంచి ప్రభుత్వం అనేలా పాలన అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివ నాగ ప్రసాద్ సర్పంచ్ బ్రహ్మయ్య టిడిపి నాయకులు శేఖర్ రెడ్డి కాజామీయా విజయుడు సర్కార్ శ్రీపతి బుజ్జప్ప కమ్మ శేఖర్ నాగేశ్వరరావు మొల్ల జాకీర్ శ్రీరాములు అయ్యన్న పలువురు టిడిపి నాయకులు సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు. పూడిచెర్లలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని టిడిపి నాయకులు ఎంఈఓ ఓంకార్ యాదవ్ వందరోజుల పాలనపై ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పూడిచెర్ల టిడిపి నాయకులు శివుడు రాజన్న పుల్లారెడ్డి సచివాలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి పైపులను పగలగొట్టడం హేయమైన చర్య

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మీది వేముల గ్రామంలో ఎస్సీ కాలనీలోని త్రాగునీటి పైపులను పగలగొట్టడం హేయమైన చర్య అని ఎమ్మార్పీఎస్ నాయకులు కిరణ్ కుమార్ గురువారం అన్నారు. గ్రామాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు సందర్శించి బాధితులతో వివరాలు తెలుసుకున్నారు. టిడిపి నాయకులు పైపులను పగలగొట్టారని వారు తెలియజేశారు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల పట్ల విపక్షత చూపించరాదని మంచినీళ్లు తాగకుండా అడ్డుకోవడం సరికాదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దళితులు పాల్గొన్నారు.

## స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్‌కు ఎస్పీ చేతులమీదుగా అవార్డు



**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్:** ఈనెల 14న పత్తికొండ మండలం హోసూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు వాకిటి శ్రీనివాసులు హత్య కేసులో ముద్దాయిలను అదుపులో తీసుకున్నందుకు ప్రతిఫలంగా స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ వీరేంద్రకు అవార్డు దక్కినట్లు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ పేర్కొన్నారు. కర్నూలు వ్యాస్ ఆడిటోరియంలో గురువారం జరిగిన నేర నియంత్రణ సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఉత్తమ పనితీరు కనపరిచినందుకు కానిస్టేబుల్ ప్రశంసా పత్రంతోపాటు నగదు బహుమతి కూడ ఎస్పీ అందజేశారు. అనంతరం కానిస్టేబుల్ వీరేంద్ర మాట్లాడుతూ, అవార్డు అందుకున్న ఆనందం వ్యక్తం చేశారు. స్పెషల్ బ్రాంచ్ పోలీస్ వీరేంద్రకు అవార్డు రావడం పట్ల పత్తికొండ పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలి : సర్పంచ్



మొక్కలు నాటుతున్న సర్పంచ్ శ్వేత కుమారీ, జగన్మోహన్ రెడ్డి

**బండి ఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** గ్రామ ప్రజలు పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ కాలూరి శ్వేత కుమారి అన్నారు. గురువారం గ్రామంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ద్వారా గ్రామాల అభివృద్ధి సాధ్యమని, అంటు వ్యాధులు, రోగాలు, విష జ్వరాలు ప్రజలకు దరిచేరవన్నారు. అనంతరం గ్రామంలో ఇటీవల 1.75 లక్షలతో నిర్మించిన వర్మి కంపోస్ట్ తయారీ కేంద్రాన్ని స్థానిక టిడిపి నాయకులు జగన్మోహన్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. వర్మీ కంపోస్ట్ తయారీ కేంద్రం ఆవరణలో మొక్కలను నాటారు.ప్రజలు తమ ఇంటి దగ్గరికి వచ్చే గ్రీన్ అంబాసిడర్ కి తడి, పొడి చెత్తను వేరుచేసి ఇవ్వాలని కోరారు.దోమలు వ్యాప్తి కాకుండా గ్రామంలో పిచికారి చేశారు.ఈ కార్యక్రమంలో కాలూరి ప్రసాద్,టిడిపి నాయకులు రఘు స్వామి రెడ్డి, నాగిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు,ఉపాధి సీసీ వరదరాజు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు



ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పేదల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ అన్నారు. గురువారం పట్టణంలోని నందమూరినగర్‌లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను, స్టిక్కర్లను ఫయాజ్, మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి కలిసి ప్రతి ఇంటికి అందించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఫయాజ్ మాట్లాడుతూ 100రోజులు పూర్తి చేసుకున్న ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటుందని తెలిపారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాష్ట్రంలో 64లక్షల మంది సామాజిక పింఛన్‌దారులకు రూ. 3వేల నుంచి రూ. 4వేలు అందజేశారన్నారు పేదల ఆకలిని తీర్చేందుకు అన్న క్యాంటీన్ల ద్వారా రూ. 5లకే భోజనం అందిస్తున్నారన్నారు. దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేస్తామని మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణం పథకంను అమలు చేస్తారన్నారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. అక్టోబర్ 1 నుంచి అర్హత కలిగిన పెన్షన్‌దారులకు పెన్షన్ మంజూరు చేసేలా గ్రామ సభలు నిర్వహించి పెన్షన్ లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ఈకార్యక్రమంలో 37వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి మాజీ కౌన్సిలర్ ఉషారాణి, మామిడి నాగరాజు, పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్, కౌన్సిలర్ నాగార్జున, తాటికొండ బుగ్గరాముడు, ఉమాకాంతమ్మ, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం | 27 సెప్టెంబరు 2024

# డియస్సీ టెట్ ప్రత్యేకం జాగ్రఫీ



## ధృవ ప్రాంతాలు (పోలార్ రీజియన్స్)

(గత వారం తరువాయి...)

**9. క్రింది వాటిని పరిశీలింపుము**

ప్రతిపాదన (ఎ) – ధృవ ప్రాంతాలలో పెద్ద చెట్లు పెరగవు. చిన్న మొక్కలు మాత్రమే పెరుగుతాయి.

కారణం (ఆర్) – ఈ ప్రాంతంలోని నేల పై పొర సంవత్సరం పొడవున రాయిలాగా గడ్డకట్టుకొని ఉంటుంది.

1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**10. టండ్రా ప్రాంతాలలో కనిపించే ఉద్భిజ సంపద ఏది?**

ఎ. నాచు బి. చిన్నచిన్న పొదలు
సి. పూలమొక్కలు

1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ మరియు సి

**11. క్రింది వాటిని జతపరుచుము**

| ప్రాంతం | ఎస్కిమోల జనాభా |
|---|---|
| 1. సైబీరియా | ఎ. 2000 |
| 2.అలస్కా | బి. 30,000 |
| 3. కెనడా | సి. 22,500 |
| 4. గ్రీన్‌లాండ్ | డి. 43,000 |

1. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**12. క్రింది ప్రాంతాలను పరిశీలించి వాటిలో ఏవి ఉత్తర ధృవ ప్రాంతంలో భాగం?**

ఎ. ఉత్తర అమెరికా ఉత్తర ప్రాంతం
బి. ఆఫ్రికా ఉత్తర ప్రాంతం
సి. ఐరోపా ఉత్తర ప్రాంతం
డి. ఆసియా ఉత్తర ప్రాంతం

1. ఎ, బి మరియు సి 2. బి,సి మరియు డి
3. ఎ,సి మరియు డి 4. ఎ,బి మరియు డి

**13. కయాక్‌లు లేక ఉమాయిక్‌లు అంటే ఏమిటి?**

1. టండ్రా ప్రాంతంలో నివసించే ఒక తెగవారు
2. టండ్రా ప్రాంతం ప్రజలు నివసించే గృహాలు
3. టండ్రా ప్రాంత ప్రజలు ఉపయోగించే పనిముట్లు
4. టండ్రా ప్రాంతంలో ప్రజలు ఉపయోగించే పడవలు

**14. క్రింది వాటిని పరిశీలింపుము**

ప్రతిపాదన (ఎ) – ధృవ ప్రాంతంలో ఉన్న ఖండాల ఉత్తరభాగాలను టండ్రా ప్రాంతం అంటారు.

కారణం (ఆర్) – టండ్రా అంటే చాలా చలిగా ఉండే ప్రాంతం లేదా మంచు భూమి

1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**15. ఎస్కిమో అన్న పదానికి అర్థం ఏమిటి?**

1. మంచు ప్రాంతాలలో నివసించేవారు
2. పచ్చిమాంసం తినేవారు
3. నాగరికంగా భాగా అభివృద్ధి చెందిన వారు
4. శాకాహారులు అని అర్థం.



**16. క్రింది వానిలో సరికాని జతను గుర్తించుము**

1. టండ్రాలో చలికాలం – నవంబరు, డిసెంబరు, జనవరి
2. టండ్రాలో వేసవికాలం – మే, జూన్, జులై
3. టండ్రాలో సూర్యుడు ప్రకాశించడం మొదలు – ఆగష్టు, సెప్టెంబరు
4. టండ్రాలో సూర్యుడు అస్తమించని నెలలు : మే, జూన్, జులై

**17. ఇగ్లూలు అంటే ఏమిటి?**

1. మంచు ప్రాంతాలలో ఉపయోగించే వాహనము
2. టండ్రా ప్రాంతాలలోని వ్యవసాయ క్షేత్రాలు
3. మంచు తుఫానులను
4. మంచు గడ్డలతో నిర్మించిన గృహాలు

**18. క్రిందివాటిని పరిశీలించి సరైన దానిని గుర్తించుము**

ప్రతిపాదన (ఎ) – పక్షులు, జంతువులు చలికాలంలో ధృవప్రాంతాలను వదిలి వేరే ప్రాంతాలకు వలస పోతాయి.

కారణం (ఆర్) – ఈ ప్రాంతాలలో తీవ్రమైన చలి, చీకటి, నీళ్ళు గడ్డకట్టి ఉండడం వలన.

1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**19. టండ్రా ప్రాంతాలలో కనిపించే జంతువులు ఏవి?**

ఎ. ధృవపు జింక మరియు లేమింగ్స్ బ్లూ ఫాక్స్
బి. మస్క్ మరియు కారిబో
సి. తోడేళ్ళు మరియు ధృవపు ఎలుగుబంట్లు
డి. కస్తూరి మృగాలు, సీల్ మరియు వాల్‌రస్ చేపలు

1. ఎ మరియు బి 2. బి మరియు సి 3. ఎ,బి మరియు సి 4.ఎ,బి,సి మరియు డి

**20. క్రింది ఏ ప్రాంతం నుండి టండ్రా ప్రాంతానికి వచ్చిన వారసులే ఎస్కిమోలుగా గుర్తింపు పొందారు?**

ఎ. అలాస్కా బి. సైబీరియా
సి. గ్రీన్‌లాండ్ డి. నార్వే ఉత్తర ప్రాంతం

1. ఎ మరియు బి 2. బి మాత్రమే
3. సి మాత్రమే 4. సి మరియు డి

**21. కెనడాలోని టండ్రా ప్రాంతంలో నివసించే తెగవారు ఎవరు?**

1. ఎస్కిమోలు 2. లాప్‌లు
3. యాకుట్‌లు 4. సామెయెడ్‌లు

**22. క్రింది వాటిని పరిశీలింపుము**

ప్రతిపాదన (ఎ) – ధృవ ప్రాంతాలలో సూర్యుడు ఎప్పుడు నడినెత్తి మీదకి రాడు

కారణం (ఆర్) – సూర్యుడు ఎప్పుడు క్షితిజం అనగా భూమి, ఆకాశం కలిసినట్టు అనిపించే ప్రదేశం దగ్గరే ఉంటాడు.

1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**23. క్రింది వాటిని జతపరుచుము**

| | |
|---|---|
| 1. వాల్‌రస్‌లను వేటాడే ప్రాంతం | ఎ. ముక్‌లుక్ |
| 2. ఎస్కిమోలను మొదట చూసిన విదేశీయులు | బి. షమాన్లు |
| 3. ఆత్మల ప్రపంచంలో సహాయం చేసేది | సి. వైకింగ్ |
| 4. ఎస్కిమోలు ధరించే బూట్లు | డి. చుకోటా |

1. 1-ఎ, 2-సి, 3-బి, 4-డి
2. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి

**24. టండ్రా ప్రాంతపు జనసాంద్రత ఏ విధంగా ఉంటుంది.**

1. ఒక చ.కి.మీ.కి 5 మంది చొప్పున
2. ఒక చ.కి.మీ.కి 10 మంది చొప్పున
3. ఒక చ.కి.మీ.కి 20 మంది చొప్పున
4. ఒక చ.కి.మీ.కి ఒకరి కంటే తక్కువ

**25. క్రింది అంశాలను పరిశీలించి ధృవ ప్రాంతంలో అవి ఏ కాలానికి సంబంధించినవో గుర్తించుము.**

ఎ. రంగు-రంగుల మొక్కలు పెరుగుతాయి.
బి. నాచు, గడ్డి, పొదలు పెరుగుతాయి.
సి. పూలు, పళ్ళు అనేక రంగుల్లో ఉంటాయి.
డి. అనేక పక్షులు, జంతువులు కనిపిస్తాయి.

1. వేసవి కాలం 2. వసంతకాలం 3. శీతాకాలం 4. వర్షాకాలం

**26. క్రింది వాటిలో సరైన అంశాలను గుర్తించుము.**

ఎ. ధృవప్రాంతంలో వేసవి ఉండే 2 నెలల్లో కూడా చలిగానే ఉంటుంది.
బి. శీతాకాలంలో గడ్డకట్టిన నదులు కరుగుతాయి.
సి. వేసవిలో చెరువులు నీటితో నిండుతాయి.
డి. నీటిలో తేలుతూ సముద్రంలోకి ప్రవేశించే వాటిని 'ఐస్ బర్గ్స్' అంటారు.

1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి

**జవాబులు :**
9)1, 10)3, 11)2, 12)3, 13)4, 14)1, 15)2, 16)3, 17)4, 18)1, 19)4, 20)2, 21)1, 22)2, 23)3, 24)4, 25)1, 26)4



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# యూపీఎస్సీ ఇంజినీరింగ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ 2025

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) 'ఇంజినీరింగ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ 2025' నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నోటిఫికేషన్ ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే, టెలికాం, డిఫెన్స్ సర్వీస్ తదితర కేంద్ర ప్రభుత్వ విభాగాలు, శాఖల్లో ఇంజినీరింగ్ ఉద్యోగాలను యూపీఎస్సీ భర్తీ చేస్తుంది. ఈ ప్రకటన ద్వారా 232 పోస్టులను భర్తీ చేయనున్నారు.

**ఏఏ విభాగాలు:**
సివిల్ ఇంజినీరింగ్, మెకానికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగాల్లో ఈ ఖాళీలను భర్తీ చేస్తారు.

**విద్యార్హతలు:**
పోస్టులను అనుసరించి గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిప్లొమా, బీఈ/ బీటెక్ చదివి ఉండాలి. లేదా ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ (ఇండియా) ఇన్‌స్టిట్యూట్ ఎగ్జామినేషన్స్ ఏ, బీ విభాగాలు ఉత్తీర్ణులై ఉండాలి. లేదా ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అసోసియేట్ మెంబర్‌షిప్ ఎగ్జామినేషన్ పార్ట్స్ 2, 3/ సెక్షన్లు ఏ, బీ అర్హత సాధించాలి. లేదా ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజినీర్స్ ఇన్‌స్టిట్యూషన్ (ఇండియా) గ్రాడ్యుయేట్ సభ్యత్వ పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. లేదా ఎంఎస్సీ (వైర్‌లెస్ కమ్యూనికేషన్ ఎలక్ట్రానిక్స్, రేడియో ఫిజిక్స్, రేడియో ఇంజినీరింగ్) ఉత్తీర్ణులై ఉండాలి.

**వయసు:** అభ్యర్థులు వయసు 2025 జనవరి 1 నాటికి 21-30 ఏళ్ల మధ్య ఉండాలి. రిజర్వేషన్ ఆధారంగా గరిష్ట వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

**దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. అభ్యర్థులు ముందుగా పార్ట్-1, పార్ట్-2 అప్లికేషన్ పూర్తి చేయాలి.

**ఎంపిక విధానం:**
స్టేజ్-1 (ప్రిలిమినరీ/ స్టేజ్-1) ఎగ్జామ్, స్టేజ్-2 (మెయిన్/ స్టేజ్-2) ఎగ్జామ్, స్టేజ్-3 (పర్సనాలిటీ టెస్ట్), మెడికల్ ఎగ్జామినేషన్, ధ్రువపత్రాల పరిశీలన ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

**ప్రిలిమినరీ/ స్టేజ్-1:** పరీక్షలో రెండు ఆబ్జెక్టివ్ టైప్ (మల్టిపుల్ చాయిస్) ప్రశ్న పత్రాలు ఉంటాయి. మొత్తం 500 మార్కులు (పేపర్ 1- 200 మార్కులు, పేపర్ 2- 300 మార్కులు) ఉంటాయి.

**మెయిన్/ స్టేజ్-2:** ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి రెండు పేపర్లు ఉంటాయి. పరీక్ష వ్యవధి మూడు గంటలు. మొత్తం 600 మార్కులు (ప్రతి పేపర్‌లో 300 మార్కులు) కేటాయించారు.

**దరఖాస్తు ఫీజు:** మహిళా/ ఎస్సీ /ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులకు ఫీజు నుంచి మినహాయింపు ఉంటుంది. ఇతరులు రూ.200 చెల్లించాలి.

**ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని పరీక్ష కేంద్రాలు:**
హైదరాబాద్, విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహిస్తారు. హైదరాబాద్, విశాఖపట్నం నగరాల్లో మాత్రమే మెయిన్స్ పరీక్ష నిర్వహిస్తారు.

**ముఖ్యమైన తేదీలు :**

- ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభ తేదీ: సెప్టెంబర్ 18, 2024
- ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: అక్టోబర్ 8, 2024
- ప్రిలిమినరీ/ స్టేజ్-1 పరీక్ష తేదీ: ఫిబ్రవరి 9, 2025
- అభ్యర్థులు పూర్తి వివరాలకు https://upsc.gov.in వెబ్‌సైట్ చూడండి.

# వంద రోజుల్లో ప్రజాదరణ పొందిన కూటమి ప్రభుత్వం..

**- ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం - కుక్కల బెడదపై ఎమ్మెల్యే ఫైర్**
**- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బివి**



వంద రోజుల పాలన కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజుల్లోనే పలు ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజాదరణ పొందిందని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని34వ వార్డులో ఆయన పాల్గొన్నారు. వంద రోజు ల్లో ప్రభుత్వం చేసిన కార్యక్రమాల గురించి ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమలు అవుతుందన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. త్వరలోనే పట్టణానికి మూడు పూటల తాగునీరు అందించే కార్యక్రమాన్ని శ్రీకారం చుడుతామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్వాస, ధ్యాస ఎప్పుడు రాష్ట్ర అభివృద్ధి పైనే ఉంటుందన్నారు. తాను కూడా ఎమ్మినూరు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి తీరుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**కమిషనర్ పై ఎమ్మెల్యే ఫైర్ :** పట్టణంలోని విచ్చలవిడిగా కుక్కల బెడద ఉందని దాన్ని నివారించడంలో మున్సిపల్ కమిషనర్ విఫలమైనట్లు ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డిపై ఫైర్ అయ్యారు. ఇకనుంచి రోడ్డుపైనగానీ వార్డుల్లో ఎక్కడైనా గానీ రోడ్లపై కుక్కలు కనబడితే మాత్రం ఇకనుంచి నాకు మీరు కనబడ దంటూ కమిషనర్ పై ఫైరయ్యారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలోఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు కుక్కల బెడద సమస్యను తీసుకెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను అర్ధరాత్రి ఎమ్మిగనూరుకు వస్తుండగా రోడ్డుపై గుంపులు గుంపులుగా కుక్కలు ఉన్నాయని, అర్ధరాత్రి సమయంలో కమిషనర్ కు ఫోన్ చేసి అక్కడకు పిలిపిద్దామని అనుకున్నానని తెలిపారు. ఇప్పటికైనా వెంటనే అధికారులు కుక్కల బెడదను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు.

# మిడుతూరులో పౌష్టికాహార మాసోత్సవాలు

**పౌష్టికాహార మాసోత్సవాలకు హాజరైన సిడిపిఓ**

**మిడుతూరు మేజర్ న్యూస్ :** అంగన్వాడీ కేంద్రం నుండి అందించబడే పాలు ,గుడ్లు , బాలామృతం పిల్లలకి పెట్టాలని అవి వారి ఎదుగుదలకు ఉపయోగపడతాయని ఐసీడీఎస్ సిడిపిఓ కోటేశ్వరి తెలిపారు . గురువారం మండల కేంద్రమైన మిడుతూరులో స్థానిక వెలుగు కార్యాలయం నందు మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోకడుమూరు, మిడుతూరు సూపర్ వైజర్లు వరలక్ష్మి ,వేమారెడ్డి రేణుకాదేవి అధ్యక్షతన పౌష్టికాహార మాసోత్సవాలు



ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు శ్రీమంతాలు

నిర్వహించారు. ఈ సందర్భంగా పోషణా అభివృద్ధికి తోడ్పడే ఆహార. పదార్థాలు, ఆకుకూరలు,రకరకాల పిండి వంటలతో, మిల్లెట్స్ ఉపయోగించి చేసే వంటకాలను స్టాలు స్టాల్ గా ప్రదర్ ఏర్పాటు చేశారు.. చిరుధాన్యాల ప్రాముఖ్యతను తెలియచేస్తూ మహిళలలో కిషోర బాలికలలో రక్త హీనతను ఎలా నివారించాలని అంశాలపై గర్భిణి స్త్రీలకుఅవగాహన కల్పించారు. అనంతరం గర్భిణి స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం మరియు పసిపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమా వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జి .నాగ శేషాచల రెడ్డి,మండలవిద్యా శాఖ అధికారి శ్రీనాథ్ ,హెల్త్ సూపర్వైజర్ , అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

**– జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష**



మొక్కలు నాటుతున్న దృశ్యం



అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని, వారానికి ఒకసారి కార్యాలయాలను, పరిసరాలను శుభ్రం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష అధికారులకు సూచించారు. గురువారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలను, వాటి పరిసరాలను శుభ్రం చేసే కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా కలెక్టర్ కార్యాలయాన్ని శుభ్రం చేసే కార్యక్రమలలో కలెక్టర్, జేసీ పాల్గొన్నారు. కార్యాలయ ఆవరణలోని పిచ్చిమొక్కలు పీకేసి చెత్తను తొలగించారు. మొక్కలు నాటారు. కలెక్టరేట్ ఆవరణలో ఫైర్ ఇంజన్ సహాయంతో నీటినితో కలెక్టరేట్ ఆవరణాన్ని శుభ్రం చేశారు. అనంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం.. ప్రకృతి పరిరక్షణకు పాటుపడదాం అంటూ అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు వివిధ రకాల పారిశుధ్య కార్యక్రమాకలు సంబంధించి 4,700కార్యక్రమాలు జరిగాయన్నారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్చల్లా కళ్యాణి, డీఆర్‌వో చిరంజీవి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, కర్నూలు ఆర్డీవో శేషిరెడ్డి, అగ్నిమాపక శాఖ అధికారి అవినాష్ జయసింహ, డీపీవో నాగరాజునాయుడు, ఏపీ ఎంఐపీపీడీ ఉమాదేవి, జిల్లా హార్టికల్చర్ అధికారి పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడలకుప్రాధాన్యత ఇవ్వాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని అర్బన్ ఎంఈవో విజయ్‌కుమార్, డీఎస్‌డీవో భూపతిరావు అన్నారు. గురువారం నగరంలోని ఔట్‌డోర్ స్టేడియంలో అండర్14,17 బాలబాలికల విభాగాల్లో అథ్లెటిక్స్, స్విమ్మింగ్, మోడ్రన్ పెంటాతలన్, షూటింగ్, స్కేటింగ్ క్రీడాంశాల్లో ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ ఎంపిక పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసంతోపాటు శారీరక ధృఢత్వాన్ని పెంచుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గిడ్డయ్య, శివకుమార్, హర్షవర్ధన్, పరమేష్,, సుంకరావు పాల్గొన్నారు.



# పాలసాగరంలో ఇది మంచి ప్రభుత్వం



ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను అందజేస్తున్న కౌన్సిలర్ హుస్సేన్ భాష

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పాలసాగరం పదవ సచివాలయం పరిధిలో కౌన్సిలర్ హుస్సేన్ భాషా ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ హుస్సేన్ భాష అధికారం చేపట్టి వంద రోజులు పూర్తయిన సందర్భంగా ఈ వంద రోజుల్లో ప్రజలకు జరిగిన సంక్షేమం గురించివార్డుప్రజలకు వివరించారు. ఇంటింటికి వెళ్లిఇవిమంచి ప్రభుత్వంస్టిక్కర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రామాచారి, నరసింహారెడ్డి, శేఖర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల కేంద్రంలో స్థానిక ఎస్సీ కాలనీలో బుధవారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వంకోల్పోయిన భాదితు కుటుంబానికి జిల్లా కాంగ్రెసు పార్టీ ప్రధాన కార్యదర్శి గుడెసే నరసింహులు.బోగ్గుల జోసఫ్ కలసి గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించి రూ 5.016వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే పెద్దకడుబూరు గ్రామం సిఎస్ఐ చర్చిపాష్టర్ రెవరెండ్ ముత్తుమనోహర్.చర్చి సంఘపెద్ద లు సెక్రటరీ బొగ్గుల రోగెన్న. ప్రసాద్ మరికొంత మంది కలిసి భాదిత కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ నాయకులు చిక్కంజానయ్య. ప్రధాన కార్యదర్శి జడరవి మండల నాయకులు అధ్వర్యంలో 50కెజిల బియ్యం కంది పప్పు. నిత్యావసర సరకులు బాధిత కుటుంబానికి అందజేశారు. అలాగే పెద్దకడుబూరు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ రంగప్ప వారి సిబ్బంది కలిసి బాధితకుటుంబాన్ని పరమార్శంచి రూ3.000 వేలు విలువ చేసే నిత్యావసర సరుకులను వారి కుటుంబాన్నికి అందజేశారు. అదేవిధంగా మండల సిపిఎం నాయకులు తిక్కన్న. పరమేశ్. హనుమంతులు కలసి భాదితులకు నిత్యావసర సరుకులు అందజేశారు.

# కెపాసిటికి మించి విద్యార్థులతో ప్రయాణిస్తున్న ఆటో పై కేసు నమోదు

**-ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** కెపాసిటికి మించి విద్యార్థులను ఆటోలో ఎక్కించుకోని వెలుతున్న ఆటో డ్రైవర్లపై గోనెగండ్ల సీఐ గంగాధర్ కేసు నమోదు చేశారు. గాజులదిన్నె ప్రాజెక్టు క్రాస్రోడ్డు దగ్గర గురువారం సాయంత్రం వాహన తనిఖీ చేపట్టారు. పిల్లిగుండ్ల, నెరుడుప్పల, ఒంటెడుదిన్నె, ఎర్రబాడు, గాజులదిన్నె గ్రామాలకు చెందిన విద్యార్థులను ఆటోడ్రైవర్లు కెపాసిటికి మించి విద్యార్థులకు ఎక్కించుకొని వెలుతుండగా సీఐ పాఠశాల విద్యార్థులు వెలుతున్న ఆటోలను నిలిపివేసి ఆటోడ్రైవర్లపై కేసు నమోదు చేశారు. ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. కె పాసిటికి మించి ప్రయాణికులను ఎక్కుంచుకోవడం వల్ల జరిగే అనర్ధనాలు. గతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గరు విద్యార్థులు మృతి చెందిన సంఘటనను సీఐ వివరించార . మరోసారి ఇలా ప్రమాదకరంగా విద్యార్థులకు కెపాసిటి మించి ఎక్కించుకుంటే ఆటోలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.



కెపాసిటికి మించి విద్యార్థులకు తో వెలుతున్న ఆటోని తనిఖీ చేస్తున్న సీఐ

# విరాళం ప్రకటించిన అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** వరద బాధితులను ఆదుకోవడానికి కర్నూలు జిల్లా అంగన్‌వాడి వర్కర్స్ హెల్పర్లు విరాళం ప్రకటించారు. గురువారం నగరంలోని స్త్రీ,శిశు సంక్షేమ శాఖ పీడీ కార్యాలయంలో నోడల్ ఆఫీసర్ పద్మినిని కలిసి జిల్లాలోని అంగన్‌వాడి హెల్పర్లకు ఇస్తున్న గౌరవ వేతనంకు సంబంధించి ఈ నెల గౌరవ వేతనం వరద బాధితుల కోసం కట్ చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి వర్కర్స్ హెల్పర్లు సంఘం నాయకురాలు లలిత, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప, రాధాక్రిష్ణ, దుర్గా పాల్గొన్నారు.

# ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో శనగ రైతులకు శిక్షణా తరగతులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని వేముగోడు గ్రామంలో ఆచార్యఎనీ రంగా విశ్వవిద్యాలయం ఎరువాక కేంద్రం ఆధ్వర్యంలో గురువారం శనగరైతులకు ఒక్క రోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. రైతులకు డాట్ సెంటర్ కో ఆర్డినేటర్ డాక్టర్ సుజాత రైతులకు శిక్షణ ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ రైతులు మేలు రకమైన శనగ విత్తనాలను అక్టోబరు 15 నుంచి నంబరు 15 లోపు సాగు చేసుకోవాలని విటావాక పవర్ తో విత్తనశుద్ధి చేసుకోవాలని పొలంలో కలుపు మొక్కలు మొలకెత్తకుండా విత్తిన 48 గంటల లోపు పెండిమితాలిన్ మంద లను పిచికారి చేసుకోవాలన్నారు. వెర్రి తెగులు ఆశించిన మొక్కలను పాలం నుంచి తొలగించాలన్నారు. వరిలో అగ్గితెగులు నివారణకు వెసాప్రదీయల్ 300 మిల్లీలీటర్ల మందును 200 లీటర్ల నీటిలో కలుపుకొని పంటలో పిచికారి చేయాలని సూచించారు. అలాగే డ్రోన్ లతో పిచికారి చేసే విధానంను రైతులక వివరించారు. ఈ కార్యక్రమలో ఏడీఏ మహమ్మద్ బాద్రీ, ఏవో హేమలత, జాకీర్, లక్ష్మన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ నిర్ధేశిత పనులను పూర్తి చేయండి

## – కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్ధేశించిన పనులను నిర్ధేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఎంపీడీఓలు, ఎపిడిలు, క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఉపాధి హామీ పథకం కింద నిర్ధేశించిన లేబర్ బడ్జెట్, వంద రోజుల పనిదినాల కల్పన, హార్టికల్చర్, అవెన్యూ ప్లాంటేషన్ పనులు, బ్లాక్ ప్లాంటేషన్ పనులు, ఫారం పాండ్స్, తదితర ప్రగతి లక్ష్యాలపై జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్లస్టర్ల వారీగా సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద నిర్ధేశించిన పనులను గడువులోగా పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో 55 ఫారం పాండ్ల తవ్వకానికి గాను 42పూర్తి చేశారని పెండింగ్‌లో ఉన్న కొత్తపల్లి, బనగానపల్లె, ఉయ్యాలవాడ, మిడుతూరు మండలాల్లో మిగిలివున లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. 427 పశుసంపద షెడ్లకు కేటాయించిన లక్ష్యానికి గాను 32షెడ్లు పూర్తి చేశారని పాములపాడు, బనగానపల్లె,



జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా క్లస్టర్ల వారీగా అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

గడివేముల మండలాల్లో పెండింగ్‌లో ఉన్న పశు సంపద షెడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. లేబర్ బడ్జెట్ మొబలైజేషన్‌లో కొత్తపల్లి, ప్యాపిలి, డోన్, రుద్రవరం, ఆళ్ళగడ్డ, ఆత్మకూరు, అవుకు, కోవెలకుంట్ల, గోస్పాడు, మిడుతూరు తదితర మండలాలు లక్ష్యసాధనలో వెనుకబడి ఉన్నాయని ప్రగతి సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. వెలుగోడు, ప్యాపిలి, డోన్, బేతంచెర్ల, సంజామల, కొలిమిగుండ్ల, శిరివెళ్ళ మండలాల్లో లక్ష్యాన్ని చేరలేదని ఈ వారంలోగా ప్రగతి సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# నూర్‌బాషా కార్పొరేషన్‌కు కృషి చేసిన మంత్రికి సన్మానం



మిఠాయిలు తినిపిస్తున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నూర్‌బాషా కార్పొరేషన్‌కు కృషి చేస్తున్న రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ అభినందనీయుడని దూదేకుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ బాబన్ అన్నారు. గురువారం దూదేకుల సంఘం ఆధ్వర్యంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను ఘనంగా సత్కరించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి డాక్టర్ దస్తగిరి, కౌన్సిలర్ జైనాబి, మాజీ కౌన్సిలర్స్ మిద్దె చిన్నహుశేని, దస్తగిరి, ప్రధాన కార్యదర్శి దస్తగిరి కోశాధికారి హుశేనప్ప, పట్టణ కార్యదర్శి ఆదాం సాహెబ్ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ బాబన్ మాట్లాడుతూ దూదేకుల కార్పొరేషన్, దూదేకుల ఫెడరేషన్‌లను మైనారిటీ శాఖ కిందకు చేర్చి స్వయం ప్రతిపత్తితో నడిచేలా 100కోట్ల బడ్జెట్ కేటాయించి దూదేకుల కార్పొరేషన్ చేయాలని అన్న విజ్ఞప్తిని మంత్రి స్వీకరించి రాష్ట్ర ముఖ్యమంత్రిచే ఆమోదింప చేయడం వల్ల సంతోషించదగ్గ విషయమన్నారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ దూదేకుల వారు కూడా మైనారిటీలో ఒక భాగమని అన్నదమ్ముల వలె కలసిమెలసి ఉండాలని ఉద్దేశంతో దూదేకుల కార్పొరేషన్‌ను మైనారిటీ శాఖకు అనుబంధంగా తీసుకుని రావడం జరుగుతుందన్నారు. అక్కా చెల్లెలను ఆడపిల్లలను చదువుపరంగా ఆర్థికపరంగా ఎదగడానికి మరిన్ని అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.

# జగన్ క్షమాపణ చెప్పాలి

## – టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీకి పాల్పడిన జగన్ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని 25వవార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేవుడి ప్రసాదంలో కల్తీకి పాల్పడి జ గన్ హిందువుల మనోభావాలను దెబ్బతీశారన్నారు. 28న తిరుమలకు వస్తున్నట్లు తెలిపిన జగన్ ముందుగా డిక్లరేషన్‌లో సంతకం చేసి, గుండు గీయించుకొని, మూడు నామాలు పెట్టుకొని స్వామివారి ఆలయం చుట్టూ వంద ప్రదక్షిణలు చేయాలన్నారు. అలా నీవు డిక్లరేషన్‌లో సంతకం చేయని పక్షంలో అక్కడే భక్తులే నీకు తగిన



మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

శాస్తి చెబుతారన్నారు. ఎన్నిసార్ల స్వామి వారికి పట్టువస్త్రాలు మీ సతీమణితో కలిసి తీసుకెళ్లారు అని ప్రశ్నించారు. ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని, కూటమి ప్రభుత్వం ప్రజల మేలుకు ఎంతో పాటుపడుతున్నా.రన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగరాజుయాదవ్, నంద్యాల నాగేంద్రకుమార్, సోమిశెట్టి నవీన్, ముంతాజ్, అబ్బాస్, స్వామిరెడ్డి, బషీర్, హనుమంతరావుచౌదరి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## క్యూఆర్ కోడ్ ద్వారా

# 48,897 మంది ప్రజల అభిప్రాయ సేకరణ

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** స్వర్ణాంధ్ర 2047 విజన్‌ప్లాన్ రూపకల్పన కోసం ఇప్పటి వరకు జిల్లాలో 48,897మంది క్యూఆర్ కోడ్ ద్వారా తమ అభిప్రాయాలను తెలియజేశారని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు. వారిలో 5,124మంది విద్యార్థులు, 12,0-17మంది రైతులు, 11,051మంది సెల్ఫ్‌ఎంప్లాయ్,బిజినెస్ వర్గాలు, 5,669మంది ప్రైవేటు ఉద్యోగులు, 10,412మంది ప్రభుత్వ ఉద్యోగులు, 4,624మంది ఇతరులు ఉన్నట్లు తెలిపారు. అలాగే జిల్లాలో 619గ్రామ సభలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో 1.69లక్షలమంది ప్రజలు పాల్గొన్నారన్నారు. 7.40లక్షల స్టిక్కర్లు, 7.40లక్షల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేయడం జరిగిందన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్



**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** కర్నూలు ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన పోతుల శ్రీదేవి గురువారం జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం ఎక్సైజ్ శాఖలో వచ్చిన మార్పులపై చర్చించారు.

## మంత్రి ఫరూక్‌ను కలిసిన

# విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నె

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఇటీవల వివిధ కార్పొరేషన్లకు నూతనంగా చైర్మన్లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నియమించడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమితులైన డోన్ టీడీపీ మాజీ ఇన్‌చార్జి మన్నె సుబ్బారెడ్డి గురువారం మంత్రి ఫరూక్‌ను నంద్యాల టీడీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్‌ను సన్మానించి పలు విషయాలపై చర్చించారు.





మంత్రి ఫరూక్‌ను సన్మానిస్తున్న మన్నె సుబ్బారెడ్డి

## నేటి నుండి బనగానపల్లె నియోజకవర్గ స్థాయి

# క్రీడలు

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** రాష్ట్ర మరియు జిల్లా ఎస్.జి.ఎఫ్ అధికారుల ఆదేశాల మేరకు బనగానపల్లె నియోజకర్గస్థాయి అండర్ – 14,17 బాలబాలికల క్రీడా పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందవరం నందు నిర్వహిస్తున్నారు. ఈ క్రీడల్లో కబడ్డీ, కోకో, వాలీబాల్, షటిల్ బాట్మింటన్, యోగా, చెస్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు ఎం.ఈ.వొ స్వరూప తెలిపారు.

# సభలో విభేదాలు భగ్గుమన్నాయి..

- ఎమ్మెల్యే ప్రసంగంలో బయటకెళ్ళిన తమ్ముళ్ళు
- మీనాక్షి మాటకు కట్టుపడ్డాడు..
- కూటమి సమస్యలను పరిష్కరించుకుంటాం : మీనాక్షి

**ఆదోని, మేజర్ న్యూస్ :** గురువారం వై.ఎం.కె పాఠశాల వద్ద ఇది మంచి ప్రభుత్వం సభను నిర్వహించారు. సభలో ఎమ్మెల్యే పార్థసారధి నోటమాట రాకమునుపే తెలుగుతమ్ముళ్లు నిరసన వ్యక్తం చేశారు. మూకు మ్మడిగా తెదేపా అభిమాన, కార్యకర్తలు సభనుండి బయటకెళ్ళి పోవడంతో రగడ కాస్త నిప్పులా మారినట్లు అనిపించింది. ఇక వివరాల్లోకెళ్తే వంద రోజుల ప్రభుత్వ పరిపాలనపై చేపడుతున్న సమావేశంలోభాగంగా, ఆదోనిలో నిరసనలు వ్యక్తమయ్యాయి. ఇందులో భాగంగానే తెలుగుతమ్ముళ్లు ఉదయం మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు నివాసం నుండి భారీ ఎత్తున బైకు ర్యాలీతో సభకు చేరుకున్నారు. ముఖ్యఅతిధులుగా తెదేపా జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, బిజెపి ఎమ్మెల్యే పార్థసారధి, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌జైన్, జనసేన ఇంచార్జీ మల్లప్ప, నాయకులు కృష్ణమ్మ, ఉమ్మి సలీం, దేవేంద్రప్ప, మున్సిపల్ ఛైర్మన్ శాంత సభను అలంకరించారు. ఈ సందర్భంగా తెదేపా జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలోనే తెదేపాలో సీనియర్ నాయకుడిగా గుర్తింపు పొందిన మీనాక్షి నాయుడు కుటుంబం మరోసారి తనమాటను పార్థసారధి గెలుపుతో నిలబెట్టుకున్నాడన్నారు. రాష్ట్ర పార్టీలోనే తనకు ప్రత్యేక ఖ్యాతి ఉందని పేర్కొన్నారు. ఆయన నేతృత్వం, ఎమ్మెల్యే పార్థసారధి సహాకారంతో ఆదోని అభివృద్ధికి మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తికి కృషి చేస్తారని తెలిపారు. అనంతరం ఉమ్మి సలీమ్ మాట్లాడుతూ, భారతదేశ



బయటకెళ్తున్న తమ్ముళ్లు

ప్రజలకు తిరుమల తిరుపతి దేవస్థానం విశిష్టతను మంట కలిపిన మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జనసేన ఇంచార్జీ మల్లప్ప మాటా ్లడుతూ, గత ప్రభుత్వంలో నాయకులు చేసిన అవినీతి అక్రమాలను ఎండగట్టి ప్రజల పక్షాన నిలబడుతామన్నారు. నిరూపయోగంగా నిర్మించిన జగనన్న ఇళ్లను రూపుదిద్దు తామన్నారు. అలాగే డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేసి విద్యార్థులకు తోడ్పాటు అందిస్తామన్నారు. ఆదోని కూటమి ఎమ్మెల్యే సభలో మైకు తీసుకోకమునుపే తమ్ముళ్లు నిరసన చేపట్టారు. సభనుండి బయటకెళ్లారు. కూర్చీలు ఖాళీగా మిగిలిపోయాయి. ఇక చేసేదేమి లేక మహిళలతోనే ఆయన మాట్లాడారు.





